RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి200 పేజీలు 04 మంగళవారం06జనవరి2026



# నాది ఆస్తుల పంచాయితీ కాదు...

## నా రాజీనామా ఆమోదించండి

మన సాక్షి గొంతుక డెస్క్ కుటుంబ గొడవలపై ఎమ్మెల్సీ కవిత మొదటిసారి స్పందించారు. తనది ఆస్తుల పంచాయితీ కాదుని, ఆత్మగౌరవ పంచాయితీ అంటూ.. తాను ఇష్టంగా కొలిచే లక్ష్మీ నరసింహ స్వామి, తన ఇద్దరు కొడుకులపై ప్రమాణం చేశారు.నైతికతలేని పార్టీలో తాను ఉండదల్చుకోలేదని.. అందుకే రాజీనామా చేశా అని చెప్పారు. తన రాజీనామాను మండలి చైర్మన్ వెంటనే ఆమోదించాలని కవిత కోరారు. శాసనమండలిలో కవిత భావోద్వేగం చెందారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. ప్రసంగం మధ్యలో కంటతడి పెట్టారు.



# విచారణ కమిషన్ వేయాలి.

**మన సాక్షి గొంతుక డెస్క్** బీఆర్ఎస్‌పై కవిత చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ కమిషన్ వేయాలి అని రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు వ్యక్తం చేశారు.ఆరోపణలు చేసిన కవిత.. తన వద్ద ఉన్న ఆధారాలను ఆ కమిషన్‌కు ఇవ్వాలి. ఇన్నాళ్లు అవినీతిలో అంటకాగి పంపకాల్లో తేడాలతోనే కవిత బీఆర్ఎస్ నుంచి బయటికి వచ్చారు. లిక్కర్ వ్యాపారం చేసి కవిత జైలుకు వెళ్లారు. లిక్కర్ కేసులో డబ్బులు సంపాదించారు.కవిత జైలుకు వెళ్లితే బీజేపీకి ఎం సంబంధం?. తప్పుచేసిన వారిని పార్టీలు జైలులో వేయవు. దర్యాప్తు సంస్థలు వేస్తాయి. కవితకు మాత్రమే ఆత్మగౌరవం ఉందా? తెలంగాణ ప్రజలకు లేదా?. ఆమె ఆత్మగౌరవం ఎలా దెబ్బతిందో అనేది వాళ్ల కుటుంబ అంశం మాత్రమే. ఇన్నాళ్లు వాళ్లతో ఉన్నప్పుడు కవిత ఎందుకు మాట్లాడలేదు. ఉద్యమ ద్రోహులు బీఆర్ఎస్‌లో చేరారని మేము మొదటి నుంచి చెప్పాం‘ అంటూ కామెంట్స్ చేశారు.

# అన్నదాతకు విద్యుత్ వెలుగులు



మన సాక్షి గొంతుక డెస్క్ విద్యుత్ అంతరాయం కలిగితే గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేకుండా‘108‘ తరహాలో విద్యుత్ అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేసిన వెంటనే మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, థర్మల్ విజన్ కెమెరాలు, సేఫ్టీ గేర్ బాక్సులతో కూడిన వాహనం క్షేత్రస్థాయికి చేరుకుంటుందని తెలిపారు. ఈ వాహనంలో ఒక ఇంజనీర్ మరియు ఇద్దరు సిబ్బంది ఉండి యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరిస్తారని వివరించారు.

# ఉచితాలను నిలిపివేయాలి

**మన సాక్షి గొంతుక డెస్క్** విద్య, వైద్యం మినహా ఇతర ఉచితాలను నిలిపివేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చెప్పారు. ఉచిత పథకాలను తక్షణమే ఆపేస్తే, రెండు తెలుగు రాష్ట్రాలకు మరింత మంచిదన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడిన ఆర్థిక లోటును భర్తీ చేసుకునే అవకాశం రెండు తెలుగు రాష్ట్రాలకూ కనిపించడం లేదన్నారు. పైగా ఎన్నికల్లో విజయం దక్కించుకోవడమే లక్ష్యంగా.. పార్టీలు ఇస్తున్న ఉచిత హామీలతో ప్రభుత్వాలు అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. ‘మీరు అప్పులు చేస్తున్నారంటే.. మీరు అప్పులు చేస్తున్నారని ఒక పార్టీపై మరోపార్టీ విమర్శలు చేస్తున్నారు.





## ప్రపంచం ట్రంప్ ముందు మోకరిల్లదు

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రపంచంలో తానే అత్యంత గొప్ప వ్యక్తినని, ఈ ప్రపంచం తనముందు మోకరిల్లుతుందనేది ట్రంప్ మాటలకు అర్థమని ఖర్గే చెప్పారు. కానీ ట్రంప్ ముందు మోకారిల్లాల్సిన అవసరం ఈ ప్రపంచానికి లేదని అన్నారు. మనం ప్రజాస్వామ్యంలో జీవిస్తున్నామని, ప్రజాస్వామ్య పద్ధతిలోనే ముందుకు పోతామని వ్యాఖ్యానించారు. ‘బతుకు, బతుకనివ్వు‘ అనేది నెహ్రూ పాలసీ అని, అదే మా పాలసీ కూడా అని చెప్పారు.

# వాట్సాప్‌లో ఉచిత న్యాయ సలహాలు



మన సాక్షి గొంతుక డెస్క్ నూతన సంవత్సర సందర్భంగా, భారత ప్రభుత్వం ఇన్ స్టంట్ మెసెంజర్ యాప్ వాట్సాప్‌లో న్యాయ సేతు చాట్‌బాట్‌ను ప్రారంభించింది. న్యాయ, న్యాయ మంత్రిత్వ శాఖ వాట్సాప్‌లోని ఒక పోస్ట్‌లో దీనిని ప్రకటించింది. న్యాయ సేతు అనేది పౌరులకు ఉచిత న్యాయ సహాయం అందించే ూ× చాట్‌బాట్. ఈ స్మార్ట్ ప్లాట్‌ఫామ్ మిమ్మల్ని న్యాయ సలహా కోసం న్యాయవాదులతో నేరుగా కలుపుతుంది, ప్రతి పౌరుడు సకాలంలో, ఖచ్చితమైన మార్గదర్శకత్వం పొందేలా చేస్తుంది.న్యాయ సేతు మీ వాట్సప్ కు నేరుగా న్యాయం పొందే సౌలభ్యాన్ని అందిస్తుంది. చట్టపరమైన సలహా, సమాచారం కోసం ఏకీకృత ఇంటర్‌ఫేస్‌ను యాక్సెస్ చేయడానికి పౌరులు తమ మొబైల్ నంబర్‌ను ధృవీకరించాలి. ఈ స్మార్ట్ నావిగేషన్ ప్రతి పౌరుడికి ప్రొఫెషనల్ చట్టపరమైన సహాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చేస్తుంది.

# సయోధ్యతోనే అభివృద్ధి సాధ్యం



మన సాక్షి గొంతుక డెస్క్ మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు.తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు పెంచుకోవడం సరికాదని, సయోధ్యతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.



## కొండగట్టు అంజన్న ను
# దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**మన సాక్షి గొంతుక మల్యాల ప్రతినిధి, నేరెళ్ళ శ్రీనివాస్**జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు అంజన్న ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయం అర్చకులు, అధికారులు స్వామి వారి తీర్థ, ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట కొండగట్టు సర్పంచ్ దారం ఆదిరెడ్డి, ఉప సర్పంచ్ కందరి ముత్యం, మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి, లక్ష్మణ చారి, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీయుల రౌండ్ టేబుల్ సమావేశం



**గోదావరిఖని పట్టణం**మన సాక్షి గొంతుక రామగుండం కార్పొరేషన్ ఏరియాపద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జనవరి 5 న పద్మశాలీయుల రౌండ్ టేబుల్ సమావేశం గోదావరిఖని త్వరలో జరుగనున్న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసే పద్మశాలి అభ్యర్థుల గెలుపు కోసం రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జనవరి 5 న సోమవారం సాయంత్రం 4 గంటలకుస్థానిక గోదావరిఖని కళ్యాణ్ నగర్ లోనిసుమంగళ్ ఫంక్షన్ హాల్ లో పద్మశాలీయుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామనిసంఘం అధ్యక్షులు చిప్ప రాజేశం,ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్, వర్కింగ్ ప్రసిడెంట్ పిట్ట లక్ష్మ నర్సయ్య కోశాధికారి కొండ సంపత్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.త్వరలో జరుగనున్న రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో మన సామాజిక వర్గ ప్రతినిధుల గెలుపు కోసం ఈ కీలకమైన రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,మన ఐక్యతను చాటుతూ, మనఅభ్యర్థులను ఎలా గెలిపించుకోవాలి..?.ఏ డివిజన్ నుండి ఎవరు పోటీ చేస్తున్నారు... వారికి మనం ఏ విధంగా అండగా నిలబడాలి..?. అనేఅంశాలపై చర్చించడానికి ఈ సమావేశం వేదిక కానుందని పేర్కొన్నారు.సమావేశం ముఖ్య ఉద్దేశ్యం:ఈ ఎన్నికల్లో పద్మశాలీయుల ఐక్యతను చాటుతూ.. మన ఓటు బ్యాంకుతో రామగుండం కార్పొరేషన్ లో వివిధ వార్డులలో పోటీ చేసే మన అభ్యర్థుల గెలుపు కోసం పద్మశాలి కుల బాంధవులను ఏకీకృతం చేయడం కోసం వ్యూహరచన చెయ్యడం, అభ్యర్థుల గెలుపుకు క్షత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యల గురించి ? పోటీ చేసే అభ్యర్థులు, సంఘ నాయకుల నుండి సూచనలు సలహాలు తీసుకోవడం, ప్రతి డివిజన్‌లో మనవారికి అందించాల్సిన నైతిక మద్దతు తదితర అంశాల గురించి చర్చించి రానున్న ఎన్నికల్లో మన పద్మశాలి అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యంగా ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.కాగా రామగుండం నగర పాలక సంస్థ బీ సి. జనరల్ స్థానం అయ్యో అవకాశం ఉన్నందున రానున్న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పద్మశాలీయుల సాతా చాటి మేయర్ స్థానాన్ని, డిప్యూటీ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకువడం తోపాటు,అధిక సంఖ్యలో మన పద్మశాలి అభ్యర్థులను డివిజన్ కార్పొరేటర్లను గెలిపించు కోవాడానికి ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలోని పద్మశాలి నాయకులు, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, పద్మశాలి మేధావులు, ఇతర అన్ని వర్గాల కుల పద్మశాలి నాయకులు, కుల భాందవులు తప్పకుండా హాజరై ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తగు సూచనలు సలహాలు ఇవ్వాలని, పద్మశాలి అభ్యర్థుల గెలుపుకు మనమందరం సహకరించి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో పద్మశాలీయుల జెండా ఎగుర వేయాలని రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిప్ప రాజేశం,ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్, వర్కింగ్ ప్రసిడెంట్ పిట్ట లక్ష్మ నర్సయ్య,కోశాధికారి కొండ సంపత్ ఈ ప్రాంతం పద్మశాలి సమాజానికి పిలుపునిచ్చారు.



# రోడ్డుపై గల కల్వర్టుకి మరమ్మతులు

**మన సాక్షి గొంతుక కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామంలో సోమవారం రోజు కొమురవెల్లి ఎంపీడీవో గ్రామాన్ని సందర్శించి గ్రామంలో నర్సరీలో గ్రామానికి సరిపడే మొక్కలు పెంచాలని సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ సెక్రటరీకి సూచనలు ఇచ్చారు. కొమురవెల్లి నుండి అయినాపూర్ వెళ్లే రోడ్డు మార్గమధ్యలో గ్దుర్గమ్మ గుడి సమీపంలో కల్వర్టు కొద్ది రోజుల క్రితం వేసిన రోడ్డు బ్రిడ్జికి సమానంగా ఉన్నందున అక్కడ ప్రమాదం పొంచి ఉన్నందున రసులాబాద్ గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి అక్కడ ఇరుపక్కల వాళ్ళు చుట్టూ రైలింగ్ నిర్మించడానికి తీర్మాంచడం జరిగింది. అట్టి పనిని ప్రారంభించిన దాన్ని సందర్శించిన ఎంపీడీవో ఇలాంటి ప్రమాదవశాత్తు ఉన్న వాటిని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, వార్డు సభ్యులు మల్లేశం, బౌధూర్, మంజుల, పరశురాములు, అశోక్, కిరణ్, శ్రీనివాస్, ఐలేని, మహిపాల్, సంతోష్, గ్రామ సిబ్బంది రాజు, తదితరులు పాల్గొన్నారు.



# రైతు మహిళలతో కలిసి వరినాట్లు వేసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక** మధ్యాహ్న భోజనం కూడా కార్మిక మహిళలతో కలిసి చేసిన ఎంపీకాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ శివారులో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రైతు మహిళలతో కలిసి పొలంలోకి దిగి వరినాట్లు వేశారు. రైతుల కష్టసుఖాలను ప్రత్యక్షంగా అనుభవిస్తూ వ్యవసాయ పనుల్లో పాల్గొన్న ఎంపీ చర్యలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.వరినాట్ల అనంతరం అక్కడే పనిచేస్తున్న మహిళా కార్మికులతో కలిసి ఎంపీ మధ్యాహ్న భోజనం చేశారు. నేలపైనే కూర్చొని సాధారణ భోజనం చేస్తూ రైతు కుటుంబాల జీవన విధానాన్ని దగ్గరగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా రైతులతో మమేకమై సాగునీటి సదుపాయాలు, పంట పెట్టుబడులు, కూలీల కొరత, ఉపాధి సమస్యలపై చర్చించారు. రైతులు చెప్పిన సమస్యలపై స్పందించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ , వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన బుసిరెడ్డి
# ఫౌండేషన్ చైర్మన్ పాండన్న



**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి** లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలంయాచారం గ్రామ వాస్తవ్యులు అయినటువంటి మక్కపాటి స్వామిరావు భార్య లిమక్కపాటి కొండమ్మ స్వర్గస్తులైనారు. వారి నివాసంలో మక్కపాటి కొండమ్మ దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నతదనంతరం వారి కుమారులు పురోశోత్తమరావు,రామారావు ని పరామర్శించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నవీరితో పాటు ఈ కార్యక్రమంలో యాచారం సర్పంచ్ కుందూరు స్వాతి రాజేందర్ రెడ్డి,కాశివారి గూడెం సర్పంచ్ షేక్ కరీం,శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి,తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,యాచారం మాజీ సర్పంచ్ రాములు,అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు గుర్రం నర్సిరెడ్డి, తిమ్మాపురం మాజీ సర్పంచ్ పాశం రవీందర్ రెడ్డి,భాస్కర్ రావు,జగన్ మోహన్ రావు, కుందూరు శ్రీనివాస రెడ్డి, కుందూరు భిక్షం రెడ్డి,మక్కపాటి శ్రీకాంత్,విష్ణు,రావులపాటి వెంకటయ్య,నితిన్,షేక్ అబ్దుల్ కరీం,బుసిరెడ్డి మట్టారెడ్డి మరియు యాచారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ టీ.కరుణాకర్ కు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**మనసాక్షి గొంతుక/కరీంనగర్ ప్రతినిధి**ప్రజలకు అందించిన ఉత్తమ సేవలకు గాను పోలీస్ శాఖలో రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా అవార్డు సాధించిన హుజురాబాద్ టౌన్ సీఐ టీ.కరుణాకర్ ను హుజురాబాద్ బీసీ జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించారు.బీసీ జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో సీఐ కరుణాకర్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, బీసీ బిడ్డగా సీఐ కరుణాకర్ రాష్ట్రస్థాయి అవార్డు పొందడం హుజురాబాద్‌కు గర్వకారణమని అన్నారు. ప్రజలకు సమాన న్యాయం అందిస్తూ, బడుగుబలహీన వర్గాల పట్ల ప్రత్యేక శ్రద్ధతో విధులు నిర్వర్తించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఇకముందు కూడా అదే స్ఫూర్తితో సేవలందిస్తూ, తన వృత్తికి మరింత వన్నె తీసుకురావాలని, భవిష్యత్తులో జాతీయస్థాయి ఉత్తమ అవార్డు సాధించి హుజురాబాద్ కీర్తి పతాకాన్ని జాతీయ స్థాయిలో ఎగురవేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయం చైర్మన్ కొలిపాక శంకర్, ఏఎంసీ డైరెక్టర్ బండారి సదానందం, మాజీ సర్పంచులు బింగి కర్ణాకర్, పంజాల రామ్ శంకర్ గౌడ్, తాళ్లపల్లి రమేష్, మాజీ కౌన్సిలర్ తాళ్లపెల్లి శ్రీనివాస్, పూలే కమిటీ అధ్యక్షుడు ఇప్పలపల్లి చంద్రశేఖర్, జేఏసీ ప్రధాన కార్యదర్శులు ఇప్పకాయల సాగర్, ఆకుల సదానందం, భారత ప్రభాకర్, చీకట్ల సమ్మయ్య, మార్త రవీందర్, ఎర్ర బొజ్జ నారాయణ, తాటిపాముల కనకయ్య, ప్రతాప్ సందీప్, మాడుగుల ఓదేలు, రామ్ సారయ్య, దొంత హరికిషన్, మామునూరి ప్రవీణ్ కుమార్, బొంగోని వెంకటయ్య, గాజర్ల బుచ్చిరాజం, పెద్దపేట రమేష్, జేకే ప్రభాకర్, గోస్కుల మధుకర్, గరవేణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నా

# నూతనంగా ఎన్నికైన ఆముల శ్రీనివాస్ సర్పంచ్ ను సన్మానించిన



**రామగుండం పట్టణం మన సాక్షి గొంతుక** అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామం గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన ఆముల శ్రీనివాసు ను ఆల్ ఎంప్లాయిస్ వెల్ పర్ సొసైటీ వ్యవస్థాపకులు టీచర్ లింగమల్ల జ్యోతి-శంకరయ్య సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజికవేత్త, ప్రజా సేవకుడు మా తోటి సహోదరుడు నూతనంగా సర్పంచిగా ఎన్నిక కావడం మాకు ఆనందకరమని తెలిపారు. అనంతరం సర్పంచ్ శ్రీనివాస్ ను శాలువా, పూలమాలతో సన్మానించి రాజ్యాంగ నిర్మిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర గ్రంథాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు, సామాజిక సేవ వ్యక్త టీచర్ లింగమల జ్యోతి-శంకరయ్య, వారి కుటుంబ సభ్యులు, వేముల సురేష్, కుమార్ కందుగుల ఆల్ ఎంప్లాయిస్ వెల్పర్ సొసైటీ కాళేశ్వరం జోన్ యాత్ ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో మహితాపూర్ బస్సు కొరకు
# కలెక్టరుకు వినతి పత్రం

**మన సాక్షి రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు** జగిత్యాల జిల్లాలో కోరుట్ల నుండి వచ్చి పోయే రాయికల్ బస్సు ను మహితాపూర్ గ్రామంలో నుండి నడపాలని కలెక్టర్ కి సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించినారు. కోరుట్ల డిపో బస్సులు కోరుట్ల రాయికల్ పోవు బస్సులు ప్రతి బస్సు మహితాపూర్ గ్రామంలో నుండి రాయికల్ వరకు వెళ్ళవచ్చని తెలిపారు. మహితాపూర్ గ్రామ ప్రజలు నిత్యం రాయికల్ పైడిమడుగు, కోరుట్ల,మరియు, మెట్పల్లి, నిజామాబాదు వరకు వరకు వెళ్లి వస్తు ఉంటారు ప్రయాణికులను రాత్రి వేళలో బస్సు స్టేజి వద్దనే దిప్పండంతో అక్కడి నుండి చీకటిలో గ్రామంలో రావడానికి కొరకు అర కోలో మీటర్ నడిచి రావాలంటే ప్రయాణికులు భయాందోళనకు గురి అవుతున్నారు. మహితాపూర్ గ్రామంలో నుండి బస్సు ను ప్రారంభించినట్లు అయితే గ్రామస్తులకు విద్యార్థులకు అందరికి ప్రయోజనకరంగా ఉంటుందని అలాగే గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు దాదాపు అరవై కి పైగా ఉండటం తో అట్టి ఇండ్లకు ప్రభుత్వం వెంటనే ఉచితంగా ఇసుకను సబ్సిడీ కింద టేకు కర్రను అంద చేయాలనీ, గ్రామ వార్డు మెంబర్లు అనుమల్ల రమ, నేమిల్ల లత, బుస గంగ మల్లయ్య, కలిసి కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనుమల్ల సత్యనారాయణ , నేమిల్ల స్వామి రెడ్డి పాల్గొన్నారు.

# వెనిజులాపై అమెరికా దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** జనవరి 5 హైదరాబాద్ వెనిజులా దేశంపై అమెరికా సామ్రాజ్యవాదం చేపడుతున్న రాజకీయ, ఆర్థిక, సైనిక దాడులు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమైనవి, ప్రజాస్వామ్య వ్యతిరేకమైనవని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తీవ్రంగా ఖండించారు సోమవారం నాడు ఆయన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటన లోఒక స్వతంత్ర సార్వభౌమ దేశం తన వనరులు, తన రాజకీయ విధానాలను స్వయంగా నిర్ణయించుకునే హక్కును కాలరాస్తూ అమెరికా సాగిస్తున్న ఈ దాడులను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని. చమురు, ఖనిజ వనరులపై కన్నేసి, “ప్రజాస్వామ్యం”, “మానవ హక్కులు” అనే ముసుగులో అమెరికా వెనిజులాపై ఆర్థిక ఆంక్షలు, రాజకీయ జోక్యాలు, కుట్రలు చేస్తోందని ఈ ఆంక్షల వల్ల వెనిజులా ప్రజలు ఆహారం, మందులు, విద్య, ఉపాధి వంటి మౌలిక అవసరాలకు కూడా దూరమవుతున్నారని. ఇది నేరుగా ప్రజలపై సాగుతున్న ఆర్థిక యుద్ధమేనని.ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూల్చివేయాలనే లక్ష్యంతో బాహ్య శక్తులు చేసే ఈ జోక్యాలు ప్రపంచ శాంతికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని. వెనిజులా సమస్యను వెనిజులా ప్రజలే పరిష్కరించుకోవాలని అక్కడి అంతర్గత వ్యవహారాల్లో అమెరికాకు ఎలాంటి హక్కు లేదని ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులు, ప్రజాస్వామ్యవాదులు, శాంతి ప్రేమికులు ఈ దాడులను ఖండించాలి ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

### రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, పురపాలక
# సంఘ సమావేశం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు** రాష్ట్ర ఎన్నికల ఆదేశాల మేరకు హాలియా పురపాలక సంఘమందిరం నందు నిర్వహించనున్న, 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు2026కు సంబంధించి, డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ వారీ ఓటరు జాబితాలు మరియు అభ్యంతరాలు/సవరణల ప్రక్రియపై ఈరోజు హాలియా పురపాలక సంఘ సమావేశ మందిరం నందు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి & మున్సిపల్ కమిషనర్, హాలియా అధ్యక్షత వహించారు. సమావేశంలో కాంగ్రెస్, బి ఆర్ యస్ బీజేపీ, బీఎస్పీ, టీ.డి.పి, సి,పి,యమ్ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.సమావేశంలో డ్రాఫ్ట్ ఓటరు జాబితాల ప్రచురణ క్లెయిమ్స్ & ఆబ్జెక్షన్స్ దాఖలు చేసే విధానం, ఓటర్ల చేర్పు, తొలగింపు, సవరణలు మరియు వార్డు మార్పులు వంటి అంశాలపై వివరంగా చర్చించబడింది.మరణించిన ఓటర్లు, డబుల్ ఓటర్లు తొలగింపు, వార్డు పరిధిలో నివసించే ఓటర్లు మాత్రమే ఆయా వార్డుల్లో ఉండేలా చూడటం, ఒక పోలింగ్ స్టేషన్‌కు గరిష్ఠంగా 800 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలు తెలిపారు.ఈ సందర్భంగా, మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, ఓటర్ల చేర్పు/తొలగింపు/సవరణలు అన్నీ ఎన్నికల చట్టాలు మరియు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఈ ఆర్ ఓ ద్వారా మాత్రమే చేపడతామని స్పష్టం చేశారు.అలాగే, అన్ని అభ్యంతరాలు పరిశీలించిన అనంతరం ఫైనల్ ఓటరు జాబితా ప్రచురించబడుతుందని తెలియజేశారు.సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల ప్రక్రియకు పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు

# గోదావరిఖని 11 ఇంక్లైన్ మైన్‌లో ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరిశీలన



**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక**
కార్మికుల పనితీరు, భద్రత, బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యక్షంగా అవగాహనరామగుండం గోదావరిఖనిలోని 11 ఇంక్లైన్ మైన్‌ను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా మైన్ లోపలికి దిగిన ఎంపీ కార్మికులు ప్రత్యక్షంగా నిర్వహిస్తున్న పనిని పరిశీలిస్తూ అక్కడ జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను దగ్గరుండి చూశారు.ఈ సందర్శనలో స్థానిక జీఎం లలిత్ కుమార్, సీనియర్ నాయకులు మల్లికార్జున్, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రఘునాథ్ తదితరులు ఎంపీ కలిసి పాల్గొన్నారు. మైన్ లోపల దాదాపు ఆరు కిలోమీటర్ల మేర నడిచిన ఎంపీ , ప్రతి అంశంపై జీఎం ద్వారా సమగ్ర వివరాలు సేకరించారు.ప్రత్యేకంగా కార్మికుల భద్రతకు తీసుకుంటున్న చర్యలు, సేఫ్టీ పరికరాలు, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టే చర్యలపై ప్రశ్నించి తెలుసుకున్నారు. అలాగే కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆరోగ్య భద్రత, పని పరిస్థితులపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ,“బొగ్గు గనుల్లో పని చేసే కార్మికులే దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది. వారి భద్రత, సంక్షేమం, అవసరమైన అన్ని సదుపాయాలు అందించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటాం” అని స్పష్టం చేశారు.కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎంపీ భరోసా ఇచ్చారు.

# మానవత్వం చాటుకున్న ముస్త్యాల యువత...!



**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక** ముస్త్యాల గ్రామంలో ఇటీవల చనిపోయిన గోసిక సురేష్ కుటుంబాన్ని ముస్త్యాల గ్రామ యువత పరామర్శించి వారికి ఆర్థిక సహాయం కింద 35వేల రూపాయలను అందజేశారు.ఆలా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని సంకల్పంతో నేనున్నానని ముందుకొచ్చిన యువ డైనమిక్ లీడర్ కొమిరినేని మనోహర్ రావు తను ముస్త్యాల చేయూత అనే ఒక గ్రూపు తయారు చేసి గ్రూప్ సభ్యులందరి సహకారంతో మా వంతుగా బాధిత కుటుంబానికి 35వేల రూపాయలు అందజేశామని ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ముస్త్యాల గ్రామ చేయూత గ్రూప్ సభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జంబోజ రాజేందర్,బెల్లంకొండ కనకయ్య, సిద్ధ శేఖర్, సుందిళ్ళ కృష్ణ, బెల్లంకొండ ప్రసాద్, బొంతల శ్రావణ్, జక్కుల రక్షిత్, కాల్వల సాయి, ఉదురుకోట కుమార్, గుర్రం మహేష్, మెరుగు మల్లేష్,బుపెల్లి ప్రేమ్,కోమిరినేని సాయి,ఎల్లోల మల్లేష్,జనగాం అనిల్ రమేష్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# లింగాయపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్ట్



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 5** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం లింగాయపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు, పాపన్నపేట పోలీస్ సిబ్బంది కలిసి జూదంపై ఆకస్మిక దాడి నిర్వహించారు.ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది:దాదిగారి కృష్ణగౌడ్, పుట్టి బాగయ్య, వగ్గు యాదయ్య, మెగావత్ కిషన్, నీరుడి లక్ష్మణ్.అదేవిధంగా పేకాటలో పాల్గొని పరారైన వ్యక్తులు:గుండమ్మ సాయిలు,పుట్టి బండాల సత్యనారాయణ,బెస్త వెంకటేశం,బుద్ధి సాయమ్మ,కర్రె సాయమ్మ సాయిలు,కోలా ధన్సింగ్
జూదం ఆడుతున్న ప్రదేశం నుండి మొత్తం రూ.26,183/- నగదును స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన నిందితులను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారి పై చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. పరారైన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. కష్టపడానీదే ఏదీ ఊరికే రాదని, ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు

### ప్రభుత్వం పూజారులకు నెలసరి జీతం ఇవ్వాలి...
# అర్చక సంఘం డిమాండ్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** జనవరి 5 హైదరాబాద్ అర్చకులు తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం సోమవారం కాచిగూడ చౌరస్తా నుండి ఆబిడ్స్ బొగ్గులకుంటలోని ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అర్చకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ మాట్లాడుతూ ధూపదీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి అర్చకునికి నెలసరి 35 వేల కనీస వేతనం ప్రభుత్వం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర వ్యాప్తంగా ఉన్న దేవాలయ అర్చకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు
# దరఖాస్తులు చేసుకోండి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని శంషాబాద్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. నాగేశ్వరరావు తెలిపారు.శంషాబాద్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ, 5వ తరగతి నుంచి 9వ తరగతులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతి ప్రవేశానికి ఈ నెల 21వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, జనన ధృవీకరణ పత్రాలతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు సమర్పించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఒక్కో పాఠశాలలో 80 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి. నాగేశ్వరరావు కోరారు.



### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్
# పార్టీలో చేరికలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి సమక్షంలో తోరూర్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేతళ్ళ సతీష్ ఆధ్వర్యంలో జాపాల గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు నోముల రవి, నోముల మహేష్,కొమ్ము కుమార్, నోముల ప్రవీణ్, ఎర్పుల ఉదయ్, నోముల కిషోర్, నోముల బాలు ఎమ్మెల్యే వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానిచ్చారు.ఈ ఈ సందర్భంగా కార్యకర్తలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల నాయకులు ఓరుగంటి లింగం,సోప్పరి దశరథ,గ్రామ జపాల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డమోని పరమేష్, ప్రధానకార్యదర్శి నోముల కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు సింగారం సుమన్, 10 వ వార్డు నెంబర్ నోముల లింగం,సింగారం మహేష్,చేతళ్ళ సందీప్,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# టిజీవో సేవలు అమోఘం

సోమవారం కలెక్టర్ కార్యాలయంలో టిజిఓస్ యూనియన్ తరపున జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా టీజీవో అధ్యక్షులు విట్టల్ సెక్రెటరీ నాగభూషణం ట్రెజరర్ శ్రీనివాస్ అసోసియేట్స్ ప్రెసిడెంట్ ఎల్లయ్య వైస్ ప్రెసిడెంట్ వేణు జాయింట్ సెక్రెటరీ నాగ రాజు ఆర్గనైజర్ సెక్రెటరీ సుదర్శన్ ఆఫీస్ సెక్రటరీ బాల్ రెడ్డి డి పి ఆర్ ఓ రాజు మరియు లింగేశ్వర్ వారితో పాటు వివిధ శాఖలకు చెందిన హెచ్వోడీస్ దేవకుమార్ ఎల్లయ్య శ్రీనివాస్ అనిల్ కుమార్ మొదలగున్నవారు ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరిచినారు జిల్లా కలెక్టర్ మంచిగా పని చేసి ముందు వరుసలో మెదక్ జిల్లాను తీసుకెళ్లాలని ఆదేశాలు ఇచ్చినారు.

తప్పుల తడక శంకర్‌పల్లి మున్సిపాల్టీ ఓటరు జాబితా:

# బిఆర్ఎస్, బిజెపి నాయకుల అసంతృప్తి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): తప్పుల తడకడ. శంకర్‌పల్లి మున్సిపాల్టీ ఓటరు జాబితా అని బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఆరోపించారు. సోమవారం శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ నాయకులు పాల్గొని, శంకర్‌పల్లి మున్సిపాలిటీ జనవరి ఒకటవ తేదీన విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో మృతి చెందిన వ్యక్తుల పేర్లు, ఒకే వ్యక్తికి రెండుసార్లు నమోదు అయిన పేర్లు, అలాగే మున్సిపాలిటీ పరిధిలో నివసించని వారి పేర్లు ఉన్నాయని, ఇవి ఎన్నికల న్యాయసమ్మతతపై సందేహాలు కలిగిస్తున్నాయని, వెంటనే తగు చర్యలు తీసుకుని ఓటరు జాబితా సవరించి, పారదర్శకమైన జాబితాను సిద్ధం చేయాలని కోరారు. స్థానికంగా పలుమార్లు తనిఖీ చేసినప్పటికీ ఈ తప్పులు ఇంకా సరి చేయలేదని మృతుల ఓట్లు, డూప్లికేట్ ఓట్లు, బయటి వారి ఓట్లు దుర్వినియోగానికి పాల్పడే అవకాశం ఉండి, నిజమైన ఓటర్ల హక్కులకు నష్టం కలిగిస్తాయని పేర్కొన్నారు. కేవలం 7 వ వార్డు పరిధిలోనే సుమారు 150 అనధికార ఓట్లు ఉన్నాయని, మొత్తం మున్సిపల్ వార్డుల్లో ఇలాంటి ఓట్లు గణనీయంగా ఉన్నాయని వాటి వల్ల ప్రజాస్వామ్య ప్రయోజనాలు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తగు చర్యలు తీసుకుని సత్వరమే సమస్య పరిష్కారించకపోతే న్యాయపోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మాసాయిపేట శ్రీనివాస్ నగర్ రైల్వే స్టేషన్ లో సౌకర్యాలు లేని దుస్థితి

## తెలంగాణ ఆర్మీ భీమ్ జిల్లా అధ్యక్షులు విజయ్






మెదక్ జిల్లా ప్రతినిధి మన సాక్షి గొంతుక జనవరి 5 శ్రీనివాస్ నగర్ రైల్వే స్టేషన్ కు జాతీయ రహదారి 800 మీటర్ల దూరంలో ప్రతి ఒక్కరికి ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు దినసరి కూలీ కార్మికులకు దగ్గరగా ఉంది వారి జీవితాలు బాగుపడేది ఎలా నూతనంగా మండల ఏర్పాటైన సందర్భంగా ప్రతి ఒక్క అధికారులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు ఏకైక రైల్వే స్టేషన్ శ్రీనివాస్ నగర్ రైల్వే స్టేషన్ అందరికీ అన్ని సౌకర్యాలు ఇక్కడి నుంచి ఉన్నాయి గత ప్రభుత్వం పాలకులు గత ఎంపీలు శ్రీనివాస్ నగర్ రైల్వే స్టేషన్ మీద తప్పుడు నివేదికలు ఇచ్చారు అవన్నీ తప్పు శ్రీనివాస్ నగర్ రైల్వే స్టేషన్లో లూబ్లైన్ ఏర్పాటు చేయాలిశ్రీనివాస్ నగర్ రైల్వే స్టేషన్ లో ఉదయం ఇంటర్సిటీ మధ్యాహ్నం దేవగిరి ఎక్స్ప్రెస్ లో ఆపాలి కొన్ని 30 సంవత్సరాల నుంచి పేపర్లలో టీవీల్లో రాయబడ్డాయి శ్రీనివాస రైల్వే స్టేషన్ కు చుట్టుపక్కల 30 గ్రామాలు దుబ్బాక నియోజకవర్గం నర్సాపూర్ నియోజకవర్గ గజ్వేల్ నియోజకవర్గం నుండి వందలాది మంది ప్రయాణికులు ప్రతిరోజు ప్రయాణిస్తారు వందల మంది ట్రైన్ లో సమోసా, చాయ్, జామకాయ, కూరగాయలు, పేపర్ బాయ్ లు, వగైరా వగైరా చాలామంది ఉపాధి దినసరి కూలి కార్మికులు బ్రతుకుతున్నారు ఇలాంటివి ఎన్నో అవకాశం ఉన్నశ్రీనివాస్ నగర్ రైల్వే స్టేషన్ పైకి రానివ్వడం లేదు గతంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పట్టించుకోలేదు ఈనాడు ఎన్నో పత్రికలో శ్రీనివాస్ నగర్ రైల్వే స్టేషన్ గురించి రాసినప్పుడే ఎంపీ రఘునందన్ రావు స్పందించడం జరుగుతుంది ఇప్పటికైనా లోటుపాట్లు తెలుసుకొని ఎంపీ రఘునాథరావు శ్రీనివాస నగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేసి రైల్వే టికెట్ కౌంటర్ వీధి దీపాలు ప్లాట్ఫారం టాయిలెట్స్ ఇలాంటివి ఎన్నో ఉన్నాయి అదేవిధంగా అసాంఘిక కార్యాలు జరుగుతున్నాయి జూద మట్కా ఎన్నో సాయంత్రం 6:00 అయిందంటే ప్రయాణికులు రావాలంటే భయపడుతున్నారు ఇప్పటికైనా ఎంపీ రఘునందన్ రావు పట్టించుకోని వద్దారంలో ఉన్న ప్రేమ ఎంపీకి శ్రీనివాస్ నగర్ రైల్వే స్టేషన్ పై చూపియాలని డిమాండ్ చేస్తున్నాం

# జనహృదయనేత జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు జగిత్యాల జిల్లా రాయికల్





పట్టణంతో పాటు మండలంలోని తదితర గ్రామాల్లో జన హృదయనేత మాజీ మంత్రి జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరిపారు.పట్టణంలోని గాంధీ చౌక్,అంగడి బజార్, రామాజీపేట, భూపతిపూర్,మూట పెల్లి,ఇటిక్యాల్,లింగాపూర్, కొత్తపేట్, బోర్నపల్లి గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ నాయకులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి ఇంటి వద్ద కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,పట్టణ మహిళా అధ్యక్షురాలు మమత,యూత్ మండల,పట్టణ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,బత్తిని నాగరాజు,నాయకులు దుగ్యాల రాజేశ్వర్ రావు,కొయ్యడి మహిపాల్,బాపురపు నర్సయ్య,ఎద్దండి దివాకర్,షాకీర్,మున్ను,కడకుంట్ల నరేష్,బత్తిని భూమయ్య, కొమ్ముల ఆది రెడ్డి,తలారి రాజేష్,మండ రమేష్,కొత్తపెల్లి గోపాల్, చింతలపల్లి గంగారెడ్డి,మాలోతు ప్రసాద్,అశోక్,రాజారెడ్డి,మోబిన్,మసూద్,షంషీర్, రాకేష్,శివ,రాజీవ్,బోదాసు జలపతి,బొంగోని భూమాగౌడ్, ఆనందం కటకం సాయి,తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా మాశెట్టి కిరణ్ గుప్త 50వ

# జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ జనవరి 05: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి పురపాలక సంఘానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు మాశెట్టి కిరణ్ గుప్త 50వ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం కాశెట్టి కన్వెన్షన్ హాలులో బందు మిత్రులు శ్రేయోభిలాషులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జై మాత అసోసియేషన్ మిత్రబృందం సభ్యులు మాశెట్టి కిరణ్ ను గజమాలతో సత్కరించి, శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి, జ్ఞాపికను అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ మిర్యాల రామకృష్ణ, మిరియాల నాగరాజు, దండు రాఘవేందర్, దండు రామకృష్ణ, పురం రామకృష్ణ, మోముల లక్ష్మణ్, మునిగాల వెంకటేష్, మాశెట్టి వెంకటేష్, మాశెట్టి సంతోష్, బచ్చు సురేష్ మొగుడంపల్లి రవీందర్ యాచం ప్రసాద్ తదితరులు ఉన్నారు.



ఇబ్రహీం పట్నంనియోజకవర్గం ను మూడు ముక్కలుగా

# చేయడం దారుణం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఉనికి కోల్పోయే విధంగా జి హెచ్ ఎంసినీ విస్తరించడం,27 మున్సిపాల్టీ లు విలీనం చేయటం సమంజసం కాదని అన్నారు. ఇబ్రాహీంపట్నం నియోజకవర్గం లో మూడు పోలీస్ కమిషనరేట్లు ఏర్పాటు చేయటం దారుణం. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కొత్తగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పక్కన ఉన్న ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ను హైదరాబాద్ కమిషనరేట్ ఏర్పాటు చేయటం సమంజసం కాదని అన్నారు.ఆదిభట్ల వార్డు 5వేలు ఉంటే తొర్రూరు వార్డు 40 వేలు ఓట్లు ఉండటం ఇంత వ్యత్యాసం చేయటం దేనికి సంకేతం అన్నారు.గత ఎన్నికలో ఫార్మా సిటీ వద్దనీ చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఫ్యూచర్ సిటీ పేరు మీద రైతుల నుండి భూములు లాక్కోవడం ఎంత వరకు సంజసం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చిలకల ముగ్గు రాములు, మాజీ ఎంపీపీ రూపేష్, మలుపు వేణుగోపాలరావు, జెర్కోని రాజు, కానుగుల మహేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బ్రహ్మాసూత్ర మరకత శివాలయంలో భక్తుల రద్దీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఉదయం నుంచి అభిషేకాలను రద్దుచేసి భక్తులకు దర్శనం కల్పించారు. కోరిన కోరికలు తీర్చే రాయి వద్ద భక్తులు బారులు తీరారు. టాలీవుడ్ హనుమాన్ సినీ నిర్మాత స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు నిర్మాతను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. భక్తులకు అన్నదాతలు మోకిల తండా రవి నాయక్, జీడిమెట్ల విశ్వనాథ్ రెడ్డి, హైదరాబాద్ హరినాథ్ రాజు, సింగాపురం విట్టలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్, కార్యదర్శి జనార్ధన్, అన్న ప్రసాద చైర్మన్ దర్శన్ గౌడ్, అర్చకులు శివసాయి ప్రసాద్, ప్రమోద్, వీరేష్ ఉన్నారు.

# ఘనంగా గోదాసి చిన్న పుట్టినరోజు వేడుకలు మరియు ఉచిత మెగా హెల్త్ క్యాంప్




మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):కాంగ్రెస్ ఓబీసీ సేవాదళ్ రాష్ట్ర నాయకులు గోదాసి చిన్న పుట్టినరోజు సందర్భంగా 16వ డివిజన్ గరీబ్ నగర్ లో మెగా హెల్త్ క్యాంప్ గోదాసి చిన్న మిత్ర మండలి ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించడం జరిగినది.మెగా హెల్త్ క్యాంపులో లక్ష్మీ గణపతి ఐ కేర్ హాస్పిటల్,శ్రీ సుస్మిత డెంటల్ క్లినిక్ మరియు అంబేద్కర్ మెమోరియల్ చారిటబుల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య పరిస్థితి పై టెస్టులు చేయడం జరిగినది ఇట్టి మెగా హెల్త్ క్యాంపులో దాదాపు గా 400 మంది ప్రజలు పాల్గొనడం జరిగినది.ఇందులో దాదాపు100మందికి కంటికి సంబంధించిన సమస్యలు ఉన్నట్టు గుర్తించిన డాక్టర్లు హైదరాబాద్ కి తీసుకెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్ చికిత్స చేస్తాము అని తెలిపినారు 50 మంది కి దంతల సమస్య ఉంటే అక్కడికక్కడే మెడిసిన్ ఇవ్వడం జరిగినది.అదేవిధంగా జనరల్ ఓపి ద్వారా వచ్చిన ప్రతి ఒక్కరికి టెస్టులు చేసి ఫ్రీగా మందులు ఇవ్వడం జరిగినది ఇంతటి సేవా పుట్టినరోజు నాడు గోదాసి చిన్న చేయడం తో తన అభిమానులు అందరూ గజమాలతో సత్కరించి అంబేద్కర్ మేమెంట తో గౌరవించడం జరిగినది.అదేవిధంగా జాన్ పాక,ధర్మారం గ్రామ లలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో గరీబ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరపూ సారన్న,ఇందిరమ్మ సమితి సభ్యులు చెక్క రమేష్,గోదాసి వీరేశం,శివరాత్రి సురేష్,శివరాత్రి శేఖర్,గండికోట సంతోష్,నాగరాజు,సంజు,బైకనీ శ్రీధర్,జీకే రాజ్ కుమార్,వడ్లూరి సాయి,ధర్మారం గ్రామ అధ్యక్షుడు జన్ను రాజు,నూర్జహాన్,ముద్దాసాని ఇందిర,ఉస్మాన్,అయాన్,బబ్బు,బబ్లు,దున్నపోతుల యుగంధర్,నవాజ్,శివ,పవన్ తదితరులు మరియు రేవూరి అభిమానులు కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రమావత్ బాలాజీ ని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్** నియోజకవర్గం పెద్దవూర మండలం,కోమటికుంట తండా వాస్తవ్యులు అయినటువంటి రమావత్ బాలాజీ గత కొన్ని రోజులుగా మలక్ పేట యశోదా హాస్పిటల్ నందు అనారోగ్యంతో బాధపడుతున్నారని రవి నాయక్ మరియు రమేష్ నాయక్ ద్వారా తెలుసుకొని వారిని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నవీరితో పాటు ఈ కార్యక్రమంలో రమావత్ రవి నాయక్, రమావత్ రమేష్ నాయక్,మాజీ సర్పంచ్ బనావత్ శంకర్ నాయక్,కిరణ్ నాయక్,రమావత్ సందీప్ నాయక్,బనావత్ పవన్ నాయక్,రమావత్ తరుణ్ నాయక్ మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా.



**మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్సి ప్రతినిధి జనవరి 05** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని ఖండే బాలూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే మాట్లాడుతూ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని పార్టీ కోసం అందరూ గట్టిగా నిలబడాల్సిన అవసరం ఉందని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. సోమవారం ఆయన ఖండేబల్లూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికల కార్యక్రమాన్ని చేపట్టారు. ఖందేబాలూర్ గ్రామానికి చెందిన ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలైన కొమ్ము స్నేహ- శ్రీనివాస్ తో పాటు పలువురు వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారి ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే నాగల్గాం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కపిల్ పటేల్ కూడా బి ఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. సుమారుగా 100 మంది వరకు కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ నాయకులకు ఎవరికి కూడా భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు భయభ్రాంతులకు గురి చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకునేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని, పథకాల పేరిట బెదిరిస్తే ఎవరు కూడా భయపడద్దని సూచించారు. తాను స్థానికంగా ఉండే అభ్యర్థినని స్థానికేతరులకు వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని పేర్కొన్నారు. రెండున్నరేళ్ల సమయం గడిచిపోయాయని మరో ఏడాది అయితే ఎన్నికల సమయం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొల్లి గంగాధర్, మాజీ ఎంపీపీ బస్వంత్ శేట్కర్, రమేష్ వాగ్రే, రాజశేఖర్ పటేల్, శివాజీ పటేల్, సదు పటేల్, హన్మ రెడ్డి, శివరాజ్ పటేల్, మాజీ సర్పంచ్ మోయిన్, రాజు గగ్రే, కపిల్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ల లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్.కమిషనర్ అరుణశ్రీ

**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ మేడం ఆదేశాల ప్రకారం డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి సూచనల మేరకు 9 మరియు 35డివిజన్లోని రాజ్యలక్ష్మి కాలనీ నందు విద్యాసంస్థలు మరియు బీసీ హాస్టల్ ఏరియాలలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది మరియు సప్తరి కాలనీ ఐబి కాలనీ జనగామ ఏరియాలో ప్రధాన కాలువలో పూడిక తీయడం చెట్ల పొదలను తొలగించడం జరిగింది ఈ స్పెషల్ డ్రైవ్ లో స్వచ్ఛత టీం తో పాటుసానిటరీ ఇన్స్పెక్టర్ రంగు నాగభూషణంతోపాటు సహాయ పర్యవేక్షకులు ఆడెపు శ్రీనివాస్ బండారు రవి యూసుఫ్ ఉమామహేశ్వర్ సారయ్య సుగుణాకర్ రెడ్డి పాల్గొన్నారు



## సిసి రోడ్డు ప్రారంభించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:**ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నేర్రపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నిధులతో ఐదు లక్షల రూపాయల తో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని కి ఇందిరమ్మ కమిటీ సభ్యులు నెర్రపల్లి గ్రామ సీనియర్ నాయకులు నూతనగ్రామపంచాయతీ పాలకవర్గం కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారం తో నేర్రపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దుతామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఓర్సు హేమలత ఉప్ప సర్పంచ్,వేణు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ్డు యాదగిరి రెడ్డి ,దుబ్బాక లింగం, తాళ్లకృష్ణ , ఇంద్రమ్మ కమిటీ సభ్యులు నిమ్మల నాగరాజు, పచ్చల సైదులు, నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం, గుడ్డేటి అరుణ్, మేకల పద్మ, గొడ్డన్ల రేణుక ,బద్దుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## అదనపు చౌక ధరల దుకాణాన్ని ఏర్పాటు చేయాలని ఆర్డీఓ కి వినతి పత్రం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి**, ఎన్, శ్రీనివాస్మల్యాల మండలంలోని మ్యాడంపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం గ్రామంలో రెండో అదనపు చౌక ధరల దుకాణాన్ని (రేషన్ షాపు) వెంటనే మంజూరు చేయాలని గ్రామ ఉప సర్పంచ్ క్యొర్ల మల్లేష్ యాదవ్ జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారిని కోరారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రామంలో 726 రేషన్ కార్డులు ఉన్నాయని, అయితే గ్రామం మొత్తానికి కేవలం ఒకే ఒక రేషన్ షాపు ఉండటం వల్ల కార్డుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దూరం కారణంగా అటు వృద్ధులు, ఇటు దూర ప్రాంతాల్లో నివసించే వారు రేషన్ తెచ్చుకోవడానికి గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.?ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని, ఉన్నతాధికారులు స్పందించి మ్యాడంపల్లి గ్రామానికి రెండో రేషన్ షాపును మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు

## శివాజీ రామారావు పటేల్ అంత్యక్రియలలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట..



**మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్సి ప్రతినిధి జనవరి 05**కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డోంగ్లీ ఉప సర్పంచ్ శివాజీ రామరావు పటేల్ ఆకస్మికంగా మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది.. ఈ విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గా గ్రామానికి వెళ్లి, శివాజీ రామరావు పటేల్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.శివాజీ రామరావు పటేల్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.శోకసంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గారు ఓదార్చారు.అనంతరం అంత్యక్రియలలో పాల్గొని పాడె మోసి అశ్రునయనాలతో వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.శివాజీ రామ రావు పటేల్ ఆకస్మిక మరణం కుటుంబానికి మాత్రమే కాకుండా కాంగ్రెస్ పార్టీకి కూడా తీరని లోటని అన్నారు.గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన ఒక నిబద్ధత,నిజాయితీ గల నాయకుడిని పార్టీ కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీకి వారు అందించిన సేవలు మరువలేనివి అని,ఒక బలమైన నాయకుడిని కోల్పోవడం పార్టీ శ్రేణులకు దుఃఖాన్ని కలిగిస్తున్నదని భావోద్వేగానికి గురయ్యారు.

## వర్ధన్నపేట నియోజకవర్గశీ అభివృద్ధి ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్ తోనే సాధ్యం



**మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్)**:వర్ధన్నపేట నియోజక వర్గం,గత పది సంవత్సరాల కాలంలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదు,అయిన కూడా వర్ధన్నపేట మున్సిపాలిటీ ప్రజలు అభివృద్ధి విషయంలో అఖిలపక్షం కాదు కాదా కనీసం పత్రిక ప్రకటన చేయలేదు.వర్ధన్నపేట కొనారెడ్డి చెరువుకు గండి పడితే గత పాలకులు ఎప్పుడూ స్పందించలేదు,అప్పుడు కూడా ఎలాంటి అఖిలపక్షం లేదు.అప్పటి బిఆర్ఎస్ నాయకులపై,అప్పటి కే.సి.ఆర్. ప్రభుత్వం పై కనీసం నిరసన కార్యక్రమము అయినా చేసిన పాపాన పోలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మినిమం రెండు సంవత్సరాల కాలంలోనే వర్ధన్నపేట కొనారెడ్డి చెరువు మళ్ళీ తెగకుండా ఒక్క నీటి బొట్టు అయినా బయటకు పోకుండా అధికార్లను,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను,ఆ ఏరియా రైతులను అప్రమత్తం చేసి కర్ర పట్టుకొని పాలేరుగా చెరువు కట్ట తెగిపోకుండా చుక్క నీరు బయటకు పోకుండా చేసిన ఘనత దళిత ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కి దక్కుతుంది.గత పాలకులు,గత ఎమ్మెల్యేలు వారి వారి లాభాక్షేపాల కోసం పని చేస్తే నాగరాజు పోలీస్ అధికారిగా బీద ప్రజల,ధనిక ప్రజల మనోభావాలు తెలిసిన వ్యక్తి కనుకనే కమిట్మెంట్ తో వర్ధన్నపేట నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు.వర్ధన్నపేట నియోజక వర్గం పేరు మీద 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్,మున్సిప్ కోర్టు,సబ్ జైలు వీటిని వర్ధన్నపేట మండల కేంద్రం మున్సిపాలిటీ పరిధిలోనే నిర్మాణాలు చేపట్టనున్నారు,అయితే వంద పడకల ఆసుపత్రి కూడా నియోజకవర్గం పేరు మీద మంజూరు అయింది,ఈ ఆసుపత్రినీ మాత్రం మూడు మండలాలకు అనుకూలంగా ఉండాలనే ఒక్క సంకల్పంతో పర్వతగిరి,ఐనవోలు,వర్ధన్నపేట సెంటర్ పాయింట్ అయినా కట్రీయాల గ్రామ శివారు ఉప్పరపెల్లి ఎక్స్ రోడ్డు పరిధిలో అన్ని సౌకర్యాలతో విశాలంగా కలిగి ఉన్న ప్రభుత్వ భూమిలో ఆసుపత్రినీ జిల్లా కలెక్టర్ సారథ్యంలో ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేయడం జరిగింది.గత పదిసంవత్సరాలుగా జరుగలేని పనులు ఈ రెండు సంవత్సరాల కాలంలో చేస్తున్నందున కే ఆర్ నాగరాజు రిజర్వేషన్ అయినా జనరల్ కేటగిరీలో అయినా వర్ధన్నపేట నియోజకవర్గంలో పాతుకపోతారేమో అనే అభద్రత భావముతో భయాందోళనలో కొందరు పేరు ఉన్న నాయకులు కుట్ర చేస్తూ ఆసుపత్రినీ లక్ష్యంగా చేసుకొని రక రకాల స్టేట్ మెంట్లు ఇప్పించడం,మున్సిపాలిటీ ఎన్నికలు బహిష్కరిస్తాం అనిపించడం రాజ్యాంగ విరుద్ధం ఈ రాద్ధాంతం ఆపి ప్రజల మనోభావాలను గౌరవించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## చల్మారెడ్డిగూడెం గ్రామ అభివృద్ధి పథంలో మరో అడుగు




**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం**అనుముల మండలం, చల్మారెడ్డిగూడెం, నూతన సర్పంచ్ జానపాటి అనూష సైదులు ఆధ్వర్యంలో గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధాన వీధుల్లో జేసీబీతో రోడ్లకు అడ్డంగా ఉన్న చెత్త దిబ్బలను మరియు ముళ్ల పొదలను, పిచ్చి, మొక్కలను చెట్లను తొలగించారు. ప్రధాన కాలువను తీపించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ"గ్రామ ప్రజల సహకారంతో చల్మారెడ్డిగూడెంను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతామని, పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ నాయకులు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ప్రధాన కార్యదర్శి రాజును సన్మానించిన సంగారెడ్డి జిల్లా అసోసియేషన్

**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి 5** మెదక్ జిల్లా, చేగుంట మండలం, తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా 33 జిల్లాల, 48000 ( నలభై ఎనిమిది వేయిల)మెడికల్ షాపులకు, చేగుంట గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు శ్రీ తోడుపునూరి రాజు ఎన్నికైనందున తనని సంగారెడ్డి జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సోదరులు అందరు వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం ఒకరికొకరు స్వీట్స్ పంచుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ ఈ కృష్ణయ్య, సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ ఏ సంతోష్, సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ ఏ దశరథ, సంగారెడ్డి టౌన్ ట్రెజరర్ కే కృష్ణ, తెలంగాణ పి ఎస్ స్ మెంబర్ ఏ ఈశ్వర్, ఇస్నాపూర్ ప్రెసిడెంట్ రమేష్, నారాయణఖేడ్ టౌన్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, నారాయణఖేడ్ ట్రెజరర్ దుర్గేష్, పి శ్రీనివాస్ గౌడ్, నర్సింలు, మచేందర్, యాదగిరి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేస్తూనే పార్టీ బలోపేతానికి కృషి చేస్తా





**మెదక్‌జిల్లాప్రతినిధిమనసాక్షి జనవరి 5 మెదక్ జిల్లా** సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులుగా హోదాను కైవసం చేసుకున్నందుకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి నర్సాపూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ఫోరం ఉపాధ్యక్షులు సంధ్యారామ కృష్ణారావు జిల్లా మండల ఫోరంలో మద్దతు తెలిపిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు పార్టీ పెద్దల సహకారం అన్నివేళలా ఉండాలని కోరారు పార్టీలో ఉన్నంతవరకు ఒక నాయకునిగా కాకుండా పార్టీ కార్యకర్తగా పార్టీ శ్రేయస్సు కోసం ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు ప్రజాసేవ చేస్తూనే తమ వంతు గా పార్టీ బలోపేతానికి ఎల్లప్పుడు నిరంతరం కృషి చేస్తామన్నారు ఫోరంలో జిల్లా మండల గ్రామ సమస్యలను కార్యవర్గ ఐక్యతతో పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు పదవులే ఎదుగుదల అంటే జవాబుదారుతనం రోజు రోజుకు అధికారం పెరగడంతో పాటు బాధ్యతయుతమైన భారం పెరిగినట్లు అని తెలిపారు

## హత్నూర సీనియర్ జర్నలిస్ట్ బక్క రవి జన్మదిన వేడుకలు..



**మన సాక్షి గొంతుక /హత్నూర** :హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన సీనియర్ విలేకరి బక్క రవి జన్మదిన వేడుకలు సోమవారం హత్నూర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జన్మదినాన్ని పురస్కరించుకొని కేకు కట్ చేసి శాలువాలతో ఘనంగా సన్మానించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం రవి మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్భంగా నాకు ప్రత్యక్షంగా ,పరోక్షంగానూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులు బడం పేట.రామస్వామి, కొమర గొల్ల కురుమ.నాగేష్ యాదవ్, . వరిగుంతం శంకర్, వీరితో పాటు హత్నూర మండల కళాకారుల సంఘం అధ్యక్షుడు పరమేశుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్ :**ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ కు చెందిన కోమాకుల పోచమ్మ తనకు లక్షెట్టిపేట మండలం ఉత్కూర్ చౌరస్తా శివారులో గల భూమిని కొందరు అక్రమంగా తీసుకున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తిప్పని అనిత తాను రిజిస్ట్రేషన్ దస్తావేజు ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట రెవెన్యూ రికార్డులలో జమాబంది చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన నాయిని లక్ష్మి గ్రామపంచాయతీ రోడ్డు నుండి తన ఇంటికి రాకపోకలు సాగించేందుకు గల త్రోవను ఉద్దేశం పూర్వకంగా మూసివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని వార్డు నెంబర్ 32కు చెందిన బాల కవిత తాను ఇందిరమ్మ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తుందని, తనకు ఉద్యోగం లేదని, వివరాలను సవరించి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని పాత గర్మిళ్ళ ప్రాంతానికి చెందిన అందే లక్ష్మి తనకు భూమి ఉందని ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇంటి పథకం వర్తింపజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్.టి.ఆర్. నగర్ కు చెందిన చింతల లక్ష్మి తన భర్త చనిపోయారని, ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ప్రమాదంలో తన కుమారుడు సైతం మృతి చెందినందున, తనకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హైటెక్ సిటీ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంచిర్యాల పట్టణంలోని 29వ వార్డు లో విద్యుత్ దీపాలు, ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మత్తులు, గ్రీన్ మ్యాట్ ఏర్పాటు, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# గ్రామము అభివృద్ధి చెందాలి



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**పడమటి కేశవపురం గ్రామంలో ఉన్న నిరుద్యోగ పేద యువతకుఉపాధి కల్పన కోసం చల్ల ఇండస్ట్రీస్ అధినేత ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా శ్రీనివాస్ రెడ్డి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేర్యాల వారిని సంప్రదించగా వారు పడమటి కేశవాపూర్ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. యువతకు లోన్లు తీసుకుంటే కావలసిన అర్హతలు,సబ్సిడీ ఎంత వర్తిస్తుంది, ఏ పత్రాలు అవసరం ఉంటాయి అనే విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే యువత స్వయం ఉపాధితో ఎదగాలని దానికి సంబంధించి ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే బ్యాంకుల ద్వారా లోన్లు తీసుకొని బిజినెస్ లు చేసి అభివృద్ధి చెందాలని ,అందులో భాగంగానే ఈ కార్యక్రమం ఏర్పడడం చేయడం జరిగిందని, ఇందుకు సహకరించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేర్యాల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామంలో ఉన్న అందరూ అభివృద్ధి చెందడమే మా ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామ ప్రయోజనాల కోసం ఈ కార్యక్రమం చేశామని రానున్న రోజుల్లో ఇంకా మరిన్ని ఉపాధి కల్పన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎస్బిఐ బ్యాంక్ చైర్మన్ శ్రీమతి శ్రీలత,ఫీల్డ్ ఆఫీసర్ సురేష్,క్రాంతి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోచన్నపేట అభివృద్ధికి తొలి అడుగు

### గుడ్ మార్నింగ్ పోచన్నపేట ప్రోగ్రాం తో ప్రజల్లోకి సర్పంచ్




**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** మండలంలోని పోచన్నపేట గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామ సర్పంచ్ ఏం డి ఫిరోజ్ కీలకమైన తొలి అడుగు వేశారు. ప్రజలతో నేరుగా మమేకమై గ్రామ సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశంతో 'గుడ్ మార్నింగ్ పోచన్నపేట' కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి సోమవారం గ్రామాన్ని నాలుగు విభాగాలుగా విభజించి, ఒక్కో విభాగాన్ని స్వయంగా సందర్శిస్తానని సర్పంచ్ ఫిరోజ్ తెలిపారు. ఆయా విభాగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులపై ప్రజల నుంచి నేరుగా వినిపించుకునే విధంగా ఈ కార్యక్రమం రూపొందించబడింది.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులపై ప్రజల నుంచి నేరుగా వినిపించుకునే విధంగా ఈ కార్యక్రమం రూపొందించబడింది.గ్రామాభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని పేర్కొన్న సర్పంచ్, ప్రతి సమస్యను స్వయంగా స్వీకరించి దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 'గుడ్ మార్నింగ్ పోచన్నపేట' కార్యక్రమంతో గ్రామంలో అభివృద్ధిపై నమ్మకం పెరుగుతూ, ప్రజల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉమేష్ చంద్ర, వార్డు మెంబర్లు జూల నర్సింలు,పరిదేసరిత,డప్పు నందిని,మేకల పద్మ ,,పోతుగంటి రజిత,అరె సతీష్,గడ్డం లావణ్య,తీగల రవి,శ్రీపతి చిరంజీవి, సంఘముల సునీత,ఎలా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.